

सत्यमेव जयते
Government of India

NATIONAL ANTI DOPING AGENCY INDIA

निष्पक्ष खेल
Play fair

ఫెయిర్ ప్లే గైడ్

నాడా ఇండియా

నిజంగా ఆడండి,
ఫెయిర్ ప్లే చేయండి

లింక్‌ట్రీ కోసం
QR కోడ్

సుజాత చతుర్వేది, ఐఏఎస్
సెక్రటరి
Sujata Chaturvedi, IAS
Secretary

భారత ప్రభుత్వం
క్రీడా విభాగం
యువ వ్యవహారాలు & క్రీడల శాఖ
Government of India
Department of Sports
Ministry of Youth Affairs & Sports



ముందు మాట

క్రీడలు ప్రజలను దగ్గరకు తీసుకురావడానికి , హద్దులను అధిగమించడానికి, శ్రేష్ఠత కోసం వ్యక్తులు కృషి చేయడంలో ప్రేరేపించడానికి ఒక శక్తివంతమైన సాధనం. క్రీడలు తమ ప్రధాన అంశంగా న్యాయబద్ధత, సమగ్రత మరియు గౌరవం యొక్క విలువల పై రూపొందుతాయి. ఈ విలువలను సంరక్షించడానికి మరియు ప్రోత్సహించడానికి, అన్ని స్థాయిల్లో సమీకృత మరియు సుస్థిరమైన క్రీడా అభివృద్ధికి నిబద్ధతతో మనం దృఢంగా నిలిచి ఉండటం ప్రధానం.

అంతర్జాతీయ క్రీడా దేశంగా భారతదేశం అభివృద్ధిని కొనసాగిస్తున్న కారణంగా, న్యాయబద్ధమైన క్రీడలకు మేము కట్టుబడి ఉండటం కేవలం నియంత్రణా ఆవశ్యకత మాత్రమే కాకుండా నైతికపరంగా కూడా తప్పనిసరిగా మారింది. అన్ని రూపాల్లోని డోపింగ్ క్రీడల ప్రాధమిక విలువలను తగ్గిస్తుంది మరియు నిజాయితీతో కూడిన పోటీ యొక్క స్ఫూర్తిని క్షీణింప చేస్తుంది.

ఈ సందర్భంగా, చదువు అనేది మనకు అత్యంత శక్తివంతమైన సాధనం. డోపింగ్ ను నివారించడం కేవలం అమలు చేయడం గురించి మాత్రమే కాకుండా, అథ్లెట్లు మరియు క్రీడా వ్యవస్థలోని సభ్యులు అందరిలో చైతన్యం, బాధ్యత మరియు నైతికపరమైన నిర్ణయాలు చేయడానికి శక్తివంతమైన పునాదిని రూపొందించడానికి సంబంధించినది కూడా. NADA ఇండియా అభివృద్ధి చేసిన ద ఫెయిర్ ప్లే గైడ్, ఈ విధానాన్ని సూచించే ప్రశంశించదగిన చొరవ.

యాంటీ–డోపింగ్ చర్యలు, ఉల్లంఘనల ఫలితాలు మరియు క్రీడా సమగ్రతను కాపాడటంలో ప్రతి ఒక్క భాగస్వామి యొక్క కీలకమైన బాధ్యత ప్రాధాన్యతను అథ్లెట్లు, కోచ్ లు, మరియు సహాయ సిబ్బంది అర్థం చేసుకోవడంలో సహాయపడటానికి ఈ గైడ్ సమగ్రమైన వ్యవస్థగా పని చేస్తుంది. ఇది తప్పుడు మార్గాలు కాకుండా ప్రతిభ, శ్రమ, పట్టుదలతో సాధించిన విజయం యొక్క నైతికమైన పోటీ సంస్కృతిని ప్రోత్సహిస్తుంది.

నైతికబద్ధమైన క్రీడలను ప్రోత్సహించే దిశగా NADA ఇండియా యొక్క అచంచలమైన అంకితభావాన్ని నేను ప్రశంశిస్తున్నాను. క్రీడల్లో న్యాయబద్ధత, సమగ్రత మరియు శ్రేష్ఠత యొక్క సూత్రాలను సమర్థించడానికి అంకితమైన వారి కోసం ఈ గైడ్ ఒక విలువైన వ్యవస్థగా నిలుస్తుందని నేను ఖచ్చితంగా చెప్పగలను.

11/4/23
(Sujata Chaturvedi)

రూమ్ నంబర్. 3, 'C' వింగ్, శాస్త్రి భవన్, న్యూఢిల్లీ-110001 టెలీ: 011-23388623
Room No. 3, 'C' Wing, Shastri Bhawan, New Delhi-110001 Tel.: 23388623
ఫ్యాక్స్: 011-23388758, ఇ-మెయిల్: secy-sports@nic.in



డైరెక్టర్ జనరల్ సందేశం

NADA ఇండియా వారి ఫెయిర్ ప్లే గైడ్‌ను అందచేయడం నాకు ఎంతో ఆనందం కలిగిస్తోంది. క్రీడా రంగంలోని వారు నీతిబద్ధమైన క్రీడలు, నైతిక ప్రవర్తన, మరియు అవగాహనతో కూడిన నిర్ణయాలు తీసుకునే సంస్కృతిని ప్రోత్సహించడానికి సమగ్రమైన మరియు అందుబాటులో ఉండే వ్యవస్థగా ఇది రూపొందించబడింది.

NADA ఇండియాలో, మా మిషన్ అమలుకు మించి ఉంటుంది ఎందుకంటే అథ్లెట్లు, కోచ్‌లు, మరియు సహాయ సిబ్బందిలో చైతన్యం, విద్య మరియు నైతిక విలువలను ప్రోత్సహించడం ద్వారా నైతికమైన క్రీడల సంస్కృతిని రూపొందించడానికి మేము కృషి చేస్తున్నాం. న్యాయబద్ధమైన క్రీడలకు అనుగుణంగా ఉండటానికి, అనుకోకుండా జరిగిన ఉల్లంఘనలను నివారించడానికి, న్యాయబద్ధమైన క్రీడలకు మార్గదర్శకులుగా వ్యవహరించడానికి కావలసిన విజ్ఞానంతో భాగస్వామ్యులకు అవగాహన కల్పించాలని ఈ ప్రచురణ ద్వారా మేము కోరుకుంటున్నాము.

కేవలం ప్రతిభ మరియు శ్రమ ద్వారా మాత్రమే కాకుండా నియమాలు పట్ల సమగ్రత మరియు గౌరవాల ద్వారా కూడా నిజమైన క్రీడా శ్రేష్ఠత సాధించబడుతుందని మా నమ్మకాన్ని ఇది సూచిస్తుంది.

క్రీడా రంగంలోని వ్యక్తులు అందరూ ఈ గైడ్‌ను విలువైన రిఫరెన్స్‌గా వినియోగించడానికి మరియు క్రీడల యొక్క పవిత్రతను సమర్థించే ఉమ్మడి మిషన్ కు చురుకుగా తోడ్పడవలసిందిగా నేను భాగస్వామ్యులను ప్రోత్సహిస్తున్నాను.

అనంత్ కుమార్
డైరెక్టర్ జనరల్
నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ, భారతదేశం

విషయ సూచిక

యాంటీ-డోపింగ్‌కు పరిచయం	1
స్వచ్ఛమైన క్రీడతో సంబంధమున్న సూత్రాలు & విలువలు	2-3
అథ్లెట్ మరియు అథ్లెట్ మద్దతు సిబ్బంది హక్కులు మరియు బాధ్యతలు	4-6
కఠినమైన బాధ్యత యొక్క సూత్రం	7
డోపింగ్ పరిణామాలు	8-9
యాంటీ-డోపింగ్ నియమం ఉల్లంఘనలు	10-11
క్రీడల్లో నిషేధిత పదార్థాలు మరియు పద్ధతులను అర్థం చేసుకోవడం	12-13
సప్లిమెంట్ వాడకంతో ఉన్న ప్రమాదాలు	14-16
మందులు వినియోగించడం మరియు చికిత్సా వినియోగం మినహాయింపులు	17-18
డోపింగ్ నియంత్రణ ప్రక్రియ	19-21
అథ్లెట్ ఆచూకీ	22
స్నీక్ అప్	23-25

యాంటీ-డోపింగ్‌కు పరిచయం



క్రీడల్లో అన్యాయంగా ప్రయోజనం పొందడానికి నిషేధిత పదార్థాలు లేదా పద్ధతులను ఉపయోగించడం నుండి అథ్లెట్లను నివారించడానికి రూపొందించబడిన నియమాలు, పద్ధతులు మరియు చొరవల వ్యవస్థను యాంటీ-డోపింగ్ కలిగి ఉంది. న్యాయబద్ధమైన ఆట, అథ్లెట్ ఆరోగ్యం మరియు నైతిక ప్రవర్తనను ప్రోత్సహిస్తూనే పోటీ సమగ్రతను కాపాడటమే యాంటీ-డోపింగ్ లక్ష్యం.

అంతర్జాతీయ వేదికపై, వరల్డ్ యాంటీ-డోపింగ్ ఏజెన్సీ (WADA) ఈ ప్రయత్నాలను ప్రపంచవ్యాప్తంగా క్రీడా సంస్థలు మరియు దేశాలు ద్వారా అనుసరించబడే ప్రామాణాల ఏకీకృత సమూహాన్ని వరల్డ్ యాంటీ-డోపింగ్ కోడ్ ద్వారా మార్గదర్శకత్వంవహిస్తోంది. ఈ నిబంధనలు అమలు చేయడానికి భారతదేశంలో, నేషనల్ యాంటీ-డోపింగ్ ఏజెన్సీ (NADA) ప్రధాన సంస్థగా వ్యవహరిస్తోంది. యువ వ్యవహారాలు & క్రీడలు శాఖ, భారత ప్రభుత్వం కింద పని చేస్తున్న NADA స్వచ్ఛమైన క్రీడా సంస్కృతిని పోషించడానికి అంకితమైన స్వతంత్రప్రతిపత్తి గల సంస్థ.

శ్యాంపిల్ సేకరణ, ఫలితాల నిర్వహణ మరియు తీర్పు, యాంటీ-డోపింగ్ అవగాహన, చైతన్యం, థెరాపెటిక్ వినియోగం మినహాయింపులు, సామాజిక శాస్త్ర విజ్ఞానం పరిశోధన, అంతర్జాతీయ సహకారం మరియు నిఘా & విచారణలు NADA కీలకమైన బాధ్యతల్లో భాగంగా ఉన్నాయి. నైతికత, సమగ్రతలకు స్థిరమైన నిబద్ధతతో, NADA ప్రతిభ, శిక్షణ మరియు నిజమైన స్ఫూర్తితో నిర్ణయించబడిన పోటీ ఉండే డోపింగ్ రహితమైన క్రీడా వాతావరణం రూపొందించడానికి కృషి చేస్తోంది.

స్వచ్ఛమైన క్రీడతో సంబంధమున్న సూత్రాలు & విలువలు

మనుష్యుల స్ఫూర్తి, శారీరక మరియు మనస్సులను సంబరం చేయడమే క్రీడా స్ఫూర్తిగా చెప్పబడుతుంది మరియు దానికి ఈ కింది లక్షణాలు ఉంటాయి:

1. నైతికత, న్యాయబద్ధంగా ఆడటం & నిజాయితీ
2. ఆరోగ్యం
3. వినోదం & ఆనందం
4. సామర్థ్యంలో శ్రేష్టత
5. వ్యక్తిత్వం మరియు చదువు
6. సమిష్టి పని
7. అంకిత భావం మరియు నిబద్ధత
8. నియమాలు మరియు చట్టాలు పట్ల గౌరవం
9. ఆత్మగౌరవం మరియు ఇతర పార్టిసిపెంట్స్ పట్ల గౌరవ భావం
10. ధైర్యం
11. కమ్యూనిటీ మరియు సంఘీభావం

ఈ విలువలు స్వచ్ఛమైన క్రీడ కోసం ప్రధానమైన పునాది. తాము పని చేసే ఏ అథ్లెట్ కైనా మరియు తమ క్రీడా వాతావరణంలో ఇతర అథ్లెట్ సహాయక సిబ్బంది (ASP) కైనా అథ్లెట్ వారికి ప్రోత్సాహం కల్పించాలి.

మూడు ప్రధానమైన క్రీడా విలువలు గలవు

1

గౌరవం

గౌరవం అంటే తమ పై మరియు ఇతరుల పై గౌరవం కలిగి ఉండటం. తమ కోసం మరియు ఇతరుల కోసం శ్రద్ధ కనబరచడం మరియు భావోద్వేగాలు, నైతిక సందిగ్ధాలు మరియు నియమాల గురించి ఆలోచనను ప్రోత్సహించడం ద్వారా గౌరవప్రదమైన ప్రవర్తనలు, సమాచార నైపుణ్యాలు మరియు ధోరణులను ప్రోత్సహించే లక్ష్యాన్ని కలిగి ఉంది.

2

ఈక్విటీ

ఈక్విటీ అనగా సాధించడానికి ప్రతి ఒక్కరికి అవకాశం కేటాయించడానికి సంబంధించినది. ఈ విలువ అందరూ తమ పూర్తి సామర్థ్యాన్ని సాధించగల అవకాశాలను ప్రోత్సహించడం పై మరియు సమానమైన స్థాయి క్రీడా స్థలం యొక్క ప్రాధాన్యతను అర్థం చేసుకోవడం పై దృష్టి సారిస్తుంది.

3

చేరిక

చేరిక అంటే అందరూ పాల్గొనడం గురించి. ఇది చేరికను మరియు లభ్యతను ప్రోత్సహించడానికి పరిష్కారాలను అర్థం చేసుకోవడం ద్వారా, వైవిధ్యాన్ని సంబరం చేసుకుని మరియు ప్రశంశించడం ద్వారా ప్రతి ఒక్కరు పాల్గొనేలా ప్రోత్సహించే లక్ష్యాన్ని కలిగి ఉంది.

టీచర్లు పిల్లల్ని (8–12 సంవత్సరాల విద్యార్థులు) కార్యకలాపాల్లో నిమగ్నం చేయడం ద్వారా గౌరవం, ఈక్విటీ మరియు చేరికల యొక్క విలువలను కలిగించడంలో సహాయపడటానికి ప్రతి క్లాస్ రూం టూల్ కిట్‌లో క్రీడా విలువలు రూపొందించబడ్డాయి. SVIEC టూల్ కిట్ WADA ADeL వ్యవస్థ పై లభ్యం మరియు దానిలో నమోదు చేయడం ద్వారా ఎవరైనా పొందవచ్చు.

https://www.wada-ama.org/en/sport-values-every-classroom

WADA యాంటీ డోపింగ్ e Learning (ADeL) పోర్టల్ కోసం లింక్

www.adel.wada-ama.org

అథ్లెట్ మరియు అథ్లెట్ మద్దతు సిబ్బంది హక్కులు మరియు బాధ్యతలు

ఈ కింద అథ్లెట్స్ యొక్క హక్కులు ఇవ్వబడినవి

ఈ కింది హక్కులు నియమావళి మరియు అంతర్జాతీయ ప్రమాణాల విధానం ద్వారా అథ్లెట్లు కలిగిన హక్కులు:



- అవకాశం సమానత్వం
- సమానమైన మరియు న్యాయబద్ధమైన పరీక్షా కార్యక్రమాలు
- వైద్య చికిత్స మరియు ఆరోగ్య రక్షణ హక్కులు
- న్యాయ హక్కు
- జవాబుదారీతనం హక్కు
- విజిల్ బ్లోయర్ హక్కులు
- విద్యా హక్కు
- డేటా రక్షణ హక్కు
- నష్టపరిహారం హక్కులు
- రక్షిత వ్యక్తుల హక్కులు
- శ్యాంపిల్ సేకరణ సమావేశం సమయంలో హక్కులు
- B శ్యాంపిల్ విశ్లేషణ హక్కు
- ఇతర హక్కులు మరియు స్వేచ్ఛలు ప్రభావితం కాదు
- దరఖాస్తు మరియు స్థితి

శ్యాంపిల్ సేకరణ సమయంలో అథ్లెట్స్ హక్కులు

- డోపింగ్ కంట్రోల్ ఆఫీసర్ (DCO) యొక్క గుర్తింపును చూడండి
- శ్యాంపిల్ సేకరణ ప్రక్రియ గురించి, ఏ అధికారి కింద ఇది నిర్వహించబడుతుంది మరియు శ్యాంపిల్ సేకరణ రకం గురించి అదనపు సమాచారం అభ్యర్థించండి
- నీరు తీసుకోవడం
- ప్రతినిధితో, అందుబాటులో ఉంటే ఇంటర్ ప్రిటర్ తో ఉండండి
- చెల్లుబాటయ్యే కారణాల కోసం డోపింగ్ నియంత్రణ స్టేషన్ కి నివేదించడంలో ఆలస్యానికి అభ్యర్థించడం
- వైకల్యాలు ఉన్న అభ్యర్థుల కోసం సవరణలు అభ్యర్థించండి (వర్తిస్తే)
- వారి హక్కులు మరియు బాధ్యతలు గురించి తెలియచేయండి
- ప్రక్రియ యొక్క రికార్డ్స్ యొక్క కాపీని స్వీకరించండి
- "రక్షిత వ్యక్తుల" యొక్క వయస్సు లేదా చట్టబద్ధమైన సామర్థ్యం లేని కారణంగా మరిన్ని రక్షణలు కావాలి.

ఈ కింద చెప్పినవి అథ్లెట్స్ యొక్క బాధ్యతలు

- వరల్డ్ యాంటీ-డోపింగ్ కోడ్ కు అనుగుణంగా నేషనల్ యాంటీ-డోపింగ్ నియమాలను అనుసరించడం.
- పోటీలో ఉన్నా లేదా పోటీలో లేకపోయినా శ్యాంపిల్ సేకరణ కోసం అందుబాటులో ఉండటం.
- నోటిఫికేషన్ నుండి శ్యాంపిల్ ప్రక్రియ పూర్తయ్యేంత వరకు అన్ని వేళల్లో డోపింగ్ కంట్రోల్ ఆఫీసర్ (DCO) లేదా చాపరోన్ యొక్క ప్రత్యక్ష పరిశీలనలో ఉండాలి.
- శ్యాంపిల్ సేకరణ ప్రక్రియ సమయంలో అభ్యర్థన మేరకు గుర్తింపును కేటాయించడం.
- వారి శరీరాల్లోకి నిషేధిత పదార్థం ప్రవేశించకుండా మరియు వారిపై ఎలాంటి నిషేధిత పద్ధతి వినియోగించబడకుండా నిర్ధారించాలి.
- ప్రత్యామ్నాయ అనుమతించదగిన చికిత్స సాధ్యం కాకపోతే NADAకి దరఖాస్తు చేయాలి మరియు థెరాపెటిక్ యూజ్ ఎగ్జమ్షన్ (TUE) కావాలి.
- డోపింగ్ నియంత్రణ కోసం ఎంపిక చేయబడ్డారని తెలియచేయబడిన తరువాత శ్యాంపిల్ సేకరణ కోసం వెంటనే నివేదించడం.
- డోపింగ్ కంట్రోల్ ఫారం (DCF)లో నమోదు చేసిన సమాచారం యొక్క ఖచ్చితత్వాన్ని నిర్ధారించడం.
- ADRVలను దర్యాప్తు చేసే ADOలతో సహకరించడం.
- ADRV కారణంగా లేదా డోపింగ్‌కు సంబంధించి నేరారోపణకు గురైనవారు లేదా వృత్తిపరంగా క్రమశిక్షణకు గురైన కారణంగా అనర్హులైన కోచ్‌లు, ట్రైనర్లు, ఫిజీషియన్స్ లేదా ఇతర అథ్లెట్ మద్దతు సిబ్బందితో పని చేయకూడదు.

అథ్లెట్ మద్దతు సిబ్బంది హక్కులు & బాధ్యతలు

నియమావళి కింద అథ్లెట్ మద్దతు సిబ్బంది మరియు ఇతర వ్యక్తుల హక్కులు:

- స్వతంత్ర విచారణ ప్యానల్ ముందు న్యాయబద్ధమైన విచారణ హక్కు
- విచారణ నిర్ణయాన్ని అప్పీలు చేసే హక్కు
- ISPPPI మరియు ఏదైనా స్థానిక వర్తించే చట్టం ప్రకారం, డేటా రక్షణకు సంబంధించిన హక్కులు


నియమావళి కింద అథ్లెట్ మద్దతు సిబ్బంది మరియు ఇతర వ్యక్తుల బాధ్యతలు:

- స్వచ్ఛమైన క్రీడా ప్రవర్తనలను ప్రోత్సహించడానికి అథ్లెట్ విలువలు మరియు ప్రవర్తనల పై వారి ప్రభావాన్ని వినియోగించడం
- వర్తించే అన్ని యాంటీ–డోపింగ్ పాలసీలు మరియు నియమాలను తెలుసుకోవడం మరియు వాటిని అనుసరించడం
- అథ్లెట్ డోపింగ్ నియంత్రణ కార్యక్రమంతో సహకరించడం
- ADRVలతో దర్యాప్తు చేసే NADAతో సహకరించడం
- గత 10 ఏళ్లల్లో వారు ADRVకి పాల్పడితే సంబంధిత IF మరియు NADAకు తెలియచేయడం
- నిషేధిత పదార్థం లేదా పద్ధతిని కలిగి ఉండటానికి దూరంగా ఉండటం, అథ్లెట్ కు అలాంటి పదార్థం లేదా పద్ధతిని అందచేయడం, ట్రాఫికింగ్, ADRVని లేదా ఇతర రకాల సంక్లిష్టతలను కప్పి పుచ్చడం మరియు డోపింగ్ కు పాల్పడిన వ్యక్తితో సంబంధాన్ని కలిగి ఉండటం (నిషేధిత సంబంధం).



కఠినమైన బాధ్యత యొక్క సూత్రం

పోటీ సమయంలో తమ సామర్థ్యానికి అథ్లెట్లు బాధ్యతవహించాలి. అదే విధంగా, తమ శరీరంలో కనిపించిన ఏదైనా పదార్థానికి అథ్లెట్లు బాధ్యతవహించాలి. తాము ఉపయోగించిన లేదా ఉపయోగించడానికి ప్రయత్నించిన, లేదా ఆ పదార్థం వారి శరీరంలోకి ఏ విధంగా ప్రవేశించినా సంబంధం లేకుండా లేదా వారికి మోసం చేసే ఉద్దేశ్యం ఉన్నా తమ శరీరంలో గుర్తించబడిన ఏదైనా నిషేధిత పదార్థానికి అథ్లెట్లు బాధ్యతవహించాలి. కాబట్టి క్రీడల్లో ఏ పదార్థాలు మరియు పద్ధతులు నిషేధించబడ్డాయి మరియు తమను ఏ విధంగా కాపాడుకోవాలి అథ్లెట్లు తెలుసుకోవలసిన అవసరం ఉంది.



డోపింగ్
పరిణామాలు

ADRVకి పాల్పడిన ఎవరైనా క్రీడలు నుండి నిషేధం ఎదుర్కోవాలని తెలుసుకోవాలి. అయితే ఇది మాత్రమే కాకుండా ఇతర పరిణామాలు కూడా ఉన్నాయి.

1. తాత్కాలిక రద్దు: ఫలితాల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యేంత వరకు లేదా అంతిమ నిర్ణయాన్ని పొందేంత వరకు వేచి ఉన్న సమయంలో ఏదైనా పోటీలో లేదా కార్యకలాపంలో పాల్గొనడం నుండి అథ్లెట్ లేదా ఎవరైనా వ్యక్తి తాత్కాలికంగా నిషేధించబడతారు.

2. అనర్హత: ADRV కారణంగా శిక్షణ, కోచింగ్, లేదా నిధులు పొందే అవకాశం వంటి ఏదైనా ఇతర కార్యకలాపంలో పోటీ పడటానికి లేదా పాల్గొనడానికి అథ్లెట్ లేదా ఇతర వ్యక్తి అనుమతించబడరు. ఈ అనర్హత సమయం ADRV పరిస్థితులను బట్టి 4 సంవత్సరాల వరకు లేదా పూర్తి జీవితాంతం ఉండవచ్చు.

3. ఫలితాల అనర్హత: ఒక నిర్దిష్టమైన సమయం, పోటీ లేదా సంఘటన సమయంలో అథ్లెట్ ఫలితాలు ధృవీకరించబడవు, దీని వలన ఏవైనా పతకాలు, పాయింట్లు మరియు బహుమతులు కూడా స్వాధీనం చేసుకోబడతాయి.

4. ప్రజలకు వెల్లడింపు: ద యాంటీ–డోపింగ్ ఆర్గనైజేషన్ (ADO) ADRV గురించి సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తుంది.

5. జరిమానాలు

6. శారీరక ఆరోగ్యం పరిణామాలు: ఒక ప్రత్యేకమైన పరిస్థితి లేదా అనారోగ్యానికి చికిత్స చేయడానికి మందులు మరియు వైద్య జోక్యాలు అభివృద్ధి చేయబడ్డాయి. పదార్థం, మోతాదు మరియు వినియోగించడం పునరావృతం చేయడాన్ని బట్టి, డోపింగ్ ఉత్పత్తులు ఆరోగ్యం పై ప్రత్యేకించి వ్యతిరేక దుష్ప్రభావాలు చూపిస్తాయి.

7. మానసిక ఆరోగ్యం పరిణామాలు: కొన్ని డోపింగ్ పదార్థాలు అథ్లెట్ మానసిక ఆరోగ్యం పై ప్రభావం చూపించవచ్చు. డోపింగ్ వలన ఆందోళన, అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్స్ లేదా మానసిక వ్యాధులు వంటి ప్రత్యక్ష పరిణామాలు కలుగుతాయి.

8. సామాజిక పరిణామాలు:

a) పేరు, ప్రతిష్టలకు హాని, మీడియా దృష్టిలో శాశ్వతంగా ఉంటాయి మరియు భవిష్యత్తులో జరిగే స్వచ్ఛమైన ప్రదర్శనలు కూడా సందేహాలకు దారి తీయవచ్చు.

b) భవిష్యత్తు కెరీర్ అవకాశాలకు హాని.

c) తోటివారు మరియు క్రీడల నుండి ఒంటరితనం.

d) స్నేహితులు మరియు కుటుంబంతో దెబ్బతిన్న సంబంధాలు.

e) ఉద్వేగభరితమైన మరియు మానసిక సంక్షేమం పై ప్రభావాలు.

f) హోదా, కీర్తి, గౌరవం మరియు విశ్వసనీయత కోల్పోవడం.

9. ఆర్థిక పరిణామాలు:

a) యాంటీ-డోపింగ్ ఆర్గనైజేషన్ (ADO) ADRVతో సంబంధమున్న వ్యయాలు సహా యాంటీ-డోపింగ్ నియమాల్లో జరిమానాలు చేర్చవచ్చు.

b)పోటీల్లో పాల్గొనలేకపోవడం వలన ప్రభుత్వ నిధులు, ఇతర రకాల ఆర్థిక మద్దతు వంటి ఆదాయం/ఆర్థికపరమైన మద్దతుకు నష్టం.

c)స్పాన్సర్ ఉపసంహరణ వలన ఆర్థిక మద్దతు కోల్పోవడం.

d) ఒప్పందంలో చేర్చబడితే, స్పాన్సర్‌కు తిరిగి చెల్లించవలసిన అవసరం.

e) బహుమతి డబ్బు వాపసు ఇవ్వడం.

f) భవిష్య కెరీర్ అవకాశాల పై దెబ్బతిన్న ప్రతిష్ట యొక్క ప్రభావం.

10. చట్టబద్ధమైన పరిణామాలు:

a) కొన్ని దేశాలు వరల్డ్ యాంటీ-డోపింగ్ కోడ్ ను అధిగమించాయి మరియు నిషేధిత పదార్థం వినియోగించడం క్రిమినల్ నేరంగా చేసాయి (ఉదా. ఆస్ట్రియా, ఇటలీ, ఫ్రాన్స్).

b) కొన్ని దేశాల్లో, నిషేధిత జాబితాలోని నిషేధిత పదార్థాలు లేదా కొన్ని పదార్థాలను అక్రమ రవాణా చేయడం, తమ వద్ద ఉంచుకోవడం లేదా ఇవ్వడానికి సంబంధించిన ADRVలు క్రిమినల్ నేరంగా పరిగణించబడతాయి.

యాంటీ-డోపింగ్
నియమం ఉల్లంఘనలు

డోపింగ్ కేవలం పాజిటివ్ పరీక్ష మాత్రమే కాదు. ఇది ఈ కింది నేషనల్ యాంటీ-డోపింగ్ రూల్ వయోలేషన్స్ (ADRVలు)లో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సంభవించడంగా నిర్వచించబడ్డాయి. NADA ఇండియా యాంటీ-డోపింగ్ నియమాలు, 2021 ప్రకారం 11 రకాల ADRVలు ఉన్నాయి.

NADR వ్యాసం సంఖ్య	ఉల్లంఘనల రకం	వీరికి వర్తిస్తుంది
2.1	అథ్లెట్ శ్యాంపిల్ లో నిషేధిత పదార్థం ఉండటం	అథ్లెట్లు మాత్రమే
2.2	నిషేధిత పదార్థాన్ని అథ్లెట్ వినియోగించడం లేదా వినియోగించడానికి ప్రయత్నించడం	అథ్లెట్లు మాత్రమే
2.3	శ్యాంపిల్ సేకరణను సమర్పించకుండా తప్పించుకోవడం, తిరస్కరించడం లేదా విఫలమవడం	అథ్లెట్లు మాత్రమే
2.4	రెజిస్టర్ చేయబడిన పరీక్షా సమూహంలో ఒక అథ్లెట్ 12 నెలల వ్యవధిలో మూడు మిస్ చేసిన పరీక్షలు మరియు/లేదా దాఖలు చేసిన వైఫల్యాల కలయికను స్థలాల వైఫల్యాలుగా పరిగణిస్తారు.	అథ్లెట్లు మాత్రమే
2.5	డోపింగ్ నియంత్రణలోని ఏదైనా భాగాన్ని ట్యాంపరింగ్ చేయడం లేదా ట్యాంపరింగ్ చేయడానికి ప్రయత్నించడం.	అథ్లెట్లు, అథ్లెట్ ను సమర్థించే సిబ్బంది మరియు ఇతర సిబ్బంది
2.6	నిషేధిత పదార్థం లేదా నిషేధిత పద్ధతిని కలిగి ఉండటం.	అథ్లెట్లు మరియు అథ్లెట్లను సమర్థించే సిబ్బంది
2.7	ఏదైనా నిషేధించబడిన పదార్థం లేదా నిషేధించబడిన పద్ధతిలో అక్రమ రవాణా చేయడం లేదా అక్రమ రవాణా చేయడానికి ప్రయత్నించడం.	అథ్లెట్లు, అథ్లెట్లకు మద్దతునిచ్చే సిబ్బంది మరియు ఇతర సిబ్బంది



2.8	ఏదైనా నిషేధిత పదార్థం లేదా నిషేధిత పద్ధతిని ఎవరైనా అథ్లెట్ కు ఇవ్వడం లేదా ఇవ్వడానికి ప్రయత్నించడం	అథ్లెట్లు,అథ్లెట్లకు మద్దతునిచ్చే సిబ్బంది మరియు ఇతర సిబ్బంది
2.9	ADRV లేదా ఏదైనా ప్రయత్నించిన ADRVకి సంబంధించిన ఏదైనా ఇతర రకమైన ఉద్దేశ్య పూర్వకమైన సంక్లిష్టత లేదా సంక్లిష్టతకు సహాయం చేయడం, ప్రోత్సహించడం, ప్రోత్సహించడం, కుట్ర చేయడం, కప్పిపుచ్చడం.	అథ్లెట్లు,అథ్లెట్లకు మద్దతునిచ్చే సిబ్బంది మరియు ఇతర సిబ్బంది
2.10	నిషేధం అమల్లో ఉన్న లేదా డోపింగ్ ఉల్లంఘనకు సమానమైన క్రిమినల్ లేదా క్రమశిక్షణా నేరానికి పాల్పడినట్లు గుర్తించబడిన కోచ్, డాక్టర్, ఫిజియో లేదా ట్రైనర్ వంటి వ్యక్తితో ప్రొఫెషనల్ లేదా క్రీడా సంబంధిత హోదాలో సంబంధం కలిగి ఉండటం.	అథ్లెట్లు,అథ్లెట్లకు మద్దతునిచ్చే సిబ్బంది మరియు ఇతర సిబ్బంది
2.11	డోపింగ్ గురించి సమాచారం భాగస్వామ్యం చేయకుండా నిరుత్సాహపరిచేందుకు మరొకర్ని బెదిరించే లేదా బెదిరించడానికి ప్రయత్నించే చర్యలు (దీనిని విజిల్ బ్లోయింగ్ అని కూడా పిలుస్తారు) లేదా అలా చేసినందుకు మరొకరి పై ప్రతీకారం తీర్చుకోవడం వంటి పనులు.	అథ్లెట్లు,అథ్లెట్లకు మద్దతునిచ్చే సిబ్బంది మరియు ఇతర సిబ్బంది



క్రీడల్లో నిషేధిత పదార్థాలు మరియు పద్ధతులను అర్థం చేసుకోవడం

నిషేధిత పదార్థాలు మరియు పద్ధతులు నిషేధిత జాబితా (జాబితా)లో చేర్చబడ్డాయి. ద వరల్డ్ యాంటీ–డోపింగ్ ఏజెన్సీ (WADA) ఏటా నిషేధిత జాబితాను ప్రచురిస్తుంది, ఇది క్రీడల్లో నిషేధించబడిన పదార్థాలు మరియు పద్ధతులను గుర్తిస్తుంది. ప్రతి సంవత్సరం అక్టోబర్‌లో, WADA రాబోయే సంవత్సరం కోసం నవీకరించిన నిషేధిత జాబితాను ప్రచురిస్తుంది. ఈ జాబితా రాబోయే సంవత్సరంలో జనవరి 1 నుండి అమల్లోకి వస్తుంది.

ఈ జాబితా అన్ని వేళలా వర్తిస్తుంది.

జాబితాలో ఈ కింది విధంగా పదార్థాలు మరియు పద్ధతులు ఉన్నాయి:

- అన్ని వేళల నిషేధించబడింది (పోటీలో మరియు పోటీ బయట)
- పోటీలో మాత్రమే నిషేధించబడింది
- నిర్దిష్టమైన క్రీడల్లో నిషేధించబడింది (ఆర్చెరీ, గోల్ఫ్ మరియు షూటింగ్)
- షరతులతో కూడినది – అథ్లెట్లు నిర్దిష్టమైన మోతాదు తీసుకోవడానికి లేదా నిర్దిష్టమైన మోతాదు శ్రేణిని తీసుకోవడానికి అనుమతించబడతారు కానీ ఆ మోతాదు లేదా పరిధి బయట అది నిషేధించబడింది (ఉదాహరణకు, ఆస్థమా ఇన్హేలర్స్‌లో కొన్ని పదార్థాలు గుర్తించబడ్డాయి). ఇతర షరతులతో కూడిన పదార్థాలు అనేగా అవి తీసుకునే విధానంతో (తీసుకునే మార్గం) మాత్రమే నిషేధించబడ్డాయి, ఉదాహరణకు, క్రీమ్ గా ఉపయోగించడం, లేదా మింగడం, లేదా పీల్చడం.

అధికారిక జాబితా WADA వెబ్ సైట్ www.wada-ama.org పై మరియు NADA వారి వెబ్ సైట్ https://nadaindia.yas.gov.in/ పై ప్రచురించబడింది

మీరు గుర్తుంచుకోవలసిన కొన్ని ముఖ్యమైన విషయాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి:

అథ్లెట్ మందులో నిషేధిత పదార్థం ఉండవచ్చు. ఏదైనా మందును వినియోగించడానికి ముందు ఎల్లప్పుడూ వైద్య సలహా తీసుకోండి మరియు దానిలో WADA నిషేధించిన పదార్థాలు ఉన్నాయో లేదో తనిఖీ చేయండి.

• భారతదేశంలో పోటీపడుతున్న అథ్లెట్లు కోసం, NADA వారి నో యువర్ మెడిసిన్ (KYM) యాప్ మందుల హోదాను తనిఖీ చేయడానికి ఒక సహాయకారి సాధనం: https://kym.nadaindia.yas.gov.in. ఇది గూగుల్ ప్లే స్టోర్ పై కూడా లభిస్తుంది.

• భారతదేశం వెలుపల ప్రధాన ఆటల్లో పాల్గొంటున్న అథ్లెట్లు కోసం, ఈ కింది వంటి WADA ఆమోదించిన అంతర్జాతీయ సాధనాలను వాడండి: అంతర్జాతీయ DRO (డ్రగ్ రిఫరెన్స్ ఆన్ లైన్): www.globaldro.com దీనిని UK, కెనడా, USA, స్విట్జర్లాండ్, మరియు ఇతర దేశాలతో సహా పలు దేశాల్లో వినియోగించబడుతోంది.

• స్థానిక మందుల మార్గదర్శకత్వం కోసం క్రీడలను నిర్వహించే దేశంలోని యాంటీ–డోపింగ్ ఏజెన్సీని లేదా క్రీడల నిర్వహకులను సంప్రదించండి.

• సంబంధిత అధికారి ద్వారా ముందస్తుగా ఆమోదించబడిన థెరాపెటిక్ యూజ్ ఎగ్జమ్షన్ (TUE)ని ఎల్లప్పుడూ వెంట తీసుకువెళ్లాలి.

• ఒక పదార్థాన్ని ఎప్పుడు తీసుకున్నారన్న విషయానికి ప్రాధాన్యత లేదు. పోటీ సమయంలో నిషేధించబడిన పదార్థాన్ని పోటీ వెలుపల తీసుకున్నప్పటికీ, అది ఇప్పటికీ అథ్లెట్ వ్యవస్థలో ఉంటే మరియు వారు పోటీలో పరీక్షకు ఎంపిక చేయబడితే అది ఇప్పటికీ సానుకూలమైన పరీక్షకు దారితీయవచ్చు.

• స్వదేశం నుండి క్రీడలు నిర్వహించే దేశానికి తెచ్చిన ఏవైనా మందుల కోసం సంబంధిత కస్టమర్స్ సలహా సమీక్షించండి. ఈ సమాచారం సాధారణంగా కస్టమ్స్ మరియు ఫ్లైట్ గైడ్ లో కేటాయించబడుతుంది. దీనిని గేమ్స్ ఆర్గనైజింగ్ కమిటీ పంపిణీ చేస్తుంది. మీకు ఖచ్చితంగా తెలియకపోతే, మీ ఇండియన్ ఒలంపిక్ అసోసియేషన్ (IOA)ని అడగండి.

• మర్చిపోవద్దు, మీరు తీసుకుంటున్న ఏదైనా మందు గురించి మీ టీమ్ డాక్టర్‌కు వెల్లడించాలి. అందువలన వారు మీకు సలహా ఇవ్వగలరు.

సప్లిమెంట్ వాడకంతో ఉన్న ప్రమాదాలు

పోషకాహార సప్లిమెంట్లు అనగా ఆహారాన్ని సరఫరా చేయడానికి ఉద్దేశ్యించబడిన ఉత్పత్తులు అని అర్థం. దీనిలో విటమిన్స్, మినరల్స్, అమినో యాసిడ్స్, వనమూలికలు, లేదా ఇతర బొటానికల్స్ వంటి ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఆహార పదార్థాలు గలవు. అవి క్యాప్సూల్స్, మాత్రలు, పౌడర్స్, ద్రవాలు లేదా సాఫ్ట్ జెల్స్ వంటి వివిధ రకాల్లో లభిస్తాయి మరియు అదనపు పోషకాలు అందించడానికి ఉద్దేశ్యించబడ్డాయి.

సప్లిమెంట్స్ ను వినియోగించడంతో ఎన్నో ప్రమాదాలు గలవు.

ఆహారపు సప్లిమెంట్లు ప్రమాదకరమైనవి. ఎందుకంటే వాటిలో నిషేధిత పదార్థాలు ఉంటాయి మరియు అథ్లెట్లు యాదృచ్ఛికంగా ADRVకి పాల్పడటానికి కారణంగా మారుతాయి మరియు తమ సంబంధిత క్రీడలు నుండి వారు నిషేధించబడేలా చేస్తాయి.

సప్లిమెంట్లలో :

- నిషేధిత పదార్థం ఉండవచ్చు
- తయారీ ప్రక్రియలో నిషేధిత పదార్థంతో కల్తీ కావచ్చు
- జాబితాలో అవి కనిపించిన దాని కంటే భిన్నమైన పేర్ల పదార్థాలు ఉండవచ్చు
- “WADA ద్వారా ఆమోదించబడింది “ లేదా “అథ్లెట్లు కోసం సురక్షితమైనది “ వంటి తప్పుడు క్లెయిమ్స్ చేయవచ్చు
- తమ బ్రాండ్స్ నుండి కొన్ని పదార్థాలను మినహాయించవచ్చు
- ఇంటర్నెట్ లో నకిలీ ఉత్పత్తులుగా విక్రయించబడవచ్చు
- సప్లిమెంట్ వాడకంతో సంబంధమున్న ప్రమాదాలను వారు పూర్తిగా అర్థం చేసుకున్నారని మరియు ఈ ప్రమాదాలను ఏ విధంగా తగ్గించాలని అథ్లెట్లు నిర్ధారించవలసిన అవసరం ఉంది
- బ్యాచ్–పరీక్ష చేయబడని సప్లిమెంట్లు అనుకోని డోపింగ్ ప్రమాదాన్ని పెంచవచ్చు

సప్లిమెంట్ ను వినియోగించడానికి ముందు అథ్లెట్లు తప్పనిసరిగా క్షుణ్ణంగా పరిశోధన చేయాలి.



అథ్లెట్లు కోసం సిఫారసులు:

ఈ ప్రమాదాలను తగ్గించడానికి,
అథ్లెట్లు పలు ముందు జాగ్రత్తలు తీసుకోవాలి:

• నిపుణుల్ని సంప్రదించండి: ఏదైనా సప్లిమెంట్ నియమావళిని ప్రారంభించడానికి ముందు ఎల్లప్పుడూ డాక్టర్, న్యూట్రిషనిస్ట్, లేదా ఆరోగ్య సంరక్షణ నిపుణులను సంప్రదించండి.

• జాగ్రత్తగా లేబుల్ ను తనిఖీ చేయాలి: WADA కేటాయించిన వర్తమాన నిషేధిత పదార్థాల జాబితాతో జాబితాలోని అన్ని పదార్థాలను బాగా చదవండి మరియు పునఃధృవీకరణ చేయండి.


• మూడవ పక్షం ధృవీకరణ: లేబుల్ పై మూడవ పక్షానికి చెందిన ధృవీకరణను తనిఖీ చేయండి

• మోతాదు మార్గదర్శకసూత్రాలను అనుసరించాలి: సిఫారసు చేసిన మోతాదులు అనుసరించండి మరియు అత్యధికంగా తీసుకోవడం నివారించండి.

• వాడకం ఆపుచేయడాన్ని పరిగణన చేయండి: సాధ్యమైతే, మొత్తంగా సప్లిమెంట్ వాడకం ఆపుచేయడం పరిగణన చేయాలి.

ఆన్‌లైన్‌లో కొనుగోళ్లను నివారించాలి: నకిలీ ఉత్పత్తులు అందుకునే ప్రమాదాన్ని నివారించడానికి ఆన్ లైన్ లో సప్లిమెంట్లు కొనుగోలు చేయడాన్ని నివారించాలి.

• అనుమానస్పద పదార్థాలను గమనించండి: నిర్దిష్టమైన చివరి అక్షరాలు లేదా సంఖ్యలు మరియు గ్రీక్ అక్షరాల కలయికలతో ఉన్నటువంటి కొన్ని పదార్థాలు కలిగిన సప్లిమెంట్లతో జాగ్రత్త వహించండి.



మీరు సప్లిమెంట్ ను ఉపయోగిస్తే

1. చిన్న మొత్తం ఉంచండి - మీకు పాజిటివ్ ఫలితం వచ్చినట్లయితే, కనీసం మీ యొక్క మిగిలిపోయిన నమూనా కలుషితమైందో లేదో తెలుసుకోవడానికి శాస్త్రీయంగా పరీక్షించే అవకాశం మీకు ఉంది.

2. బ్యాచ్-పరీక్షా సర్టిఫికెట్ ఉంచండి - మీరు సప్లిమెంట్ తీసుకుంటుంటే, బ్యాచ్-పరీక్షించిన ఉత్పత్తిని ఎంచుకోవడం ద్వారా మీ ప్రమాదాన్ని తగ్గించుకోండి.

3. రసీదు వలే కొనుగోలు ప్రూఫ్ ను ఉంచండి .

సహజంగా గుర్తించబడిన పోషకాహారానికి ఎలాంటి ప్రత్యామ్నాయం లేదు. సరైన సమయంలో సరైన ఆహారాన్నిసరైన పరిమాణంలో తీసుకోవడం ఉత్తమమైన విధానం.



మందులు వినియోగించడం మరియు చికిత్సా వినియోగం మినహాయింపులు

అథ్లెట్ ఆరోగ్యం ప్రధానమైనది. చట్టబద్ధమైన వైద్య కారణాల కోసం అథ్లెట్ నిషేధిత పదార్థం గల మందును లేదా నిషేధిత పద్ధతిని వినియోగించవలసిన అవసరం ఉన్న అథ్లెట్ అలా చేయగలడు. నిషేధిత జాబితాలో జాబితా చేయబడిన పదార్థాలను కలిగి ఉన్న మందులు అవసరమయ్యే అనారోగ్యం లేదా పరిస్థితి ఉన్న అథ్లెట్లు చికిత్సా వినియోగ మినహాయింపు (TUE) పొందాలి.

నిషేధిత పదార్థం లేదా పద్ధతిని ఉపయోగించి చికిత్స చేసినప్పటికీ, అథ్లెట్లకు వైద్య పరిస్థితులకు చికిత్స చేయవచ్చని TUE నిర్ధారిస్తుంది, అదే సమయంలో మంజూరు చేయబడే ప్రమాదాన్ని నివారిస్తుంది. TUE వీటికి మంజూరు చేయబడుతుంది:

- వ్యాధి నిర్ధారణ గావించబడిన వైద్య పరిస్థితి
- నిర్ణీత సమయ వ్యవధి
- మోతాదు మరియు వాడకం యొక్క ఫ్రీక్వెన్సీని నిర్ణయించడం
- అందచేయడానికి ఒక నిర్ణీత మార్గం



ఏదైనా మందు తీసుకోవడానికి ముందు, ఒక అథ్లెట్ గా మీరు జాబితాలోని హోదాను లేదా NADAతో తనిఖీ చేయాలి. పదార్థం నిషేధించబడితే, TUE కోసం దరఖాస్తు చేయడానికి మీరు ప్రక్రియను అనుసరించవలసిన అవసరం ఉంది.

TUE ప్రక్రియ



వైద్యుడు

అథ్లెట్ ఆమె/అతని ఫిజీషియన్ వద్దకు వెళ్తారు మరియు నిషేధిత పదార్థం లేదా పద్ధతిని వినియోగించవలసిన అవసరమున్న వైద్య పరిస్థితితో వ్యాధి నిర్ధారణ చేయబడతారు

అథ్లెట్

TUE కోసం దరఖాస్తు చేయాలి

ADO TUE మేనేజర్/అడ్మినిస్ట్రేటర్

పూర్తి చేసిన దరఖాస్తును ADO TUECకి సమర్పించాలి

TUEC

నిర్ణయం తీసుకోవడానికి 21 రోజులు

TUEC నిర్ణయం ADAMలోని రికార్డ్ గురించి అథ్లెట్ కు తెలియచేయాలి



వైద్య పదార్థం లేదా అందచేసే మార్గాన్ని సూచించిన తరువాత సాధ్యమైనంత త్వరగా అథ్లెట్లు TUE కోసం దరఖాస్తు చేయాలి. పదార్థం పోటీలోనే నిషేధించబడితే, పోటీకి కనీసం 30 రోజులు ముందు దరఖాస్తు చేయడాన్ని నిర్ధారించాలి.

డోపింగ్ నియంత్రణ ప్రక్రియ

అథ్లెట్లను ఎప్పుడైనా, ఎక్కడైనా పరీక్షించవచ్చు. పరీక్షను పోటీలో, పోటీ వెలుపల, శిక్షణా వేదికలు లేదా అథ్లెట్ ఇంట్లో లేదా ప్రస్తుత నివాసంలో చేయవచ్చు. ముందస్తు నోటీసు లేకుండా కూడా పరీక్ష నిర్వహించబడవచ్చు.

అథ్లెట్లు డోపింగ్ నియంత్రణ (పరీక్ష) కోసం ఎంపిక చేయబడినప్పుడు, వారు ఈ కింది ప్రక్రియకు గురవుతారు:

మూత్రం శ్యాంపిల్ సేకరణ కోసం





- అథ్లెట్లు శ్యాంపిల్ సేకరణ పాత్రను ఎంచుకోవాలి – అది సీలు చేయబడి మరియు తాకబడని విధంగా ఉందని నిర్ధారించాలి.
- అథ్లెట్ తో సమానమైన లింగానికి చెందిన DCO అందించబడుతున్న శ్యాంపిల్ ను చూస్తారు.
- అథ్లెట్లు శ్యాంపిల్ సేకరణ కిట్ ను ఎంచుకోవాలి – అది సీలు చేయబడి, తాకబడని విధంగా ఉందని మరియు రెండు బాటిల్స్ పై నంబర్లు (కోడ్స్) ఒకే విధంగా ఉన్నాయని నిర్ధారించబడాలి.
- అథ్లెట్లు మూత్రం శ్యాంపిల్ ను “A” మరియు “B” బాటిల్స్ గా విభజిస్తారు మరియు వాటికి సీలు వేస్తారు.
- అథ్లెట్లు డోపింగ్ కంట్రోల్ ఫారంలో (DCF)సమాచారాన్ని సమీక్షించాలి మరియు తమ కోచ్ పేరు, గత 7 రోజుల్లో తాము తీసుకున్న మందులు మరియు సప్లిమెంట్లు వంటి కొన్ని వివరాలు చేర్చాలి– వారి ఇమెయిల్ అడ్రస్ కు ఒక కాపీ పంపించబడుతుంది.

డోపింగ్ నియంత్రణ ప్రక్రియ గురించి ఏదైనా విచారం ఉన్నట్లయితే, అథ్లెట్ వాటిని DCF పై లేదా సప్లిమెంటరీ రిపోర్ట్ పత్రం పై రాయవచ్చు.

శ్యాంపిల్స్ WADAచే గుర్తించబడిన ప్రయోగశాలకు గోప్యంగా పంపించబడతాయి; అంటే వారికి అథ్లెట్ పేరు లేదా జాతీయత గురించి తెలియదు – కేవలం శ్యాంపిల్ నంబర్ మాత్రమే తెలుస్తుంది.

• A శ్యాంపిల్ తెరవబడింది మరియు విశ్లేషించబడింది
• A శ్యాంపిల్ నెగిటివ్ ఫలితం వస్తే, ఇక ప్రక్రియ ముగిసిందని అర్థం
• నమూనాలను 10 సంవత్సరాల వరకు భద్రపరుస్తారు మరియు తదుపరి విశ్లేషించవచ్చు
• B నమూనా సురక్షితంగా భద్రపరచబడుతుంది

A నమూనా పాజిటివ్‌గా పరీక్షించబడితే

• అథ్లెట్ అభ్యర్థిస్తే B నమూనా తెరిచే తేదీ, సమయం మరియు ప్రదేశం గురించి అథ్లెట్ కు తెలియచేయబడుతుంది.
• అథ్లెట్ B నమూనా విశ్లేషించబడవద్దని ఎంచుకోవచ్చు
• B నమూనాను తెరిచే సమయంలో హాజరయ్యే అవకాశం అథ్లెట్ మరియు/లేదా వారి ప్రతినిధికి ఉంటుంది
• B నమూనా తెరిచే సమయంలో హాజరయ్యే తమ హక్కును కూడా అథ్లెట్ మాఫీ చేయవచ్చు

B నమూనా పాజిటివ్ గా పరీక్షించబడితే

• A నమూనాలో వెల్లడైనవి B నమూనాలో నిర్ధారిస్తే, లేదా B నమూనాను విశ్లేషించకూడదని అథ్లెట్ నిర్ణయిస్తే, A నమూనాలో వెల్లడైనవి ఆరోపించబడిన ADRVగా పరిగణన చేయబడతాయి.

బ్లడ్ శ్యాంపిల్ సేకరణ కోసం

కొన్నిసార్లు బ్లడ్ సేకరించబడుతుంది. ఈ ప్రక్రియ చాలా పోలి ఉంటుంది:
• రక్తం తీయడంలో శిక్షణ పొందిన మరియు కావలసిన అర్హతలు కలిగిన బ్లడ్ కంట్రోల్ ఆఫీసర్ (BCO) ద్వారా రక్తం సేకరించబడుతుంది.
• అథ్లెట్లు బ్లడ్ శ్యాంపిల్ సేకరణ కిట్ ను ఎంచుకోవచ్చు – అది సీలు చేయబడి, తాకబడలేదని మరియు అన్ని వయల్స్ పై నంబర్లు ఒకటే అని నిర్ధారించాలి.
• రక్తాన్ని తీసుకోవడానికి ముందు అథ్లెట్లు 10 నిముషాలు (విశ్రాంతిలో) కూర్చోవాలి.
• అథ్లెట్ బయోలాజికల్ పాస్ పోర్ట్ (ABP) రక్త పరీక్ష సేకరించబడినప్పుడు, రెండు గంటలు ముందు శిక్షణ పొందకూడదు లేదా పోటీ పడకూడదు. కాబట్టి, వాళ్లు ఇటీవల చురుకుగా ఉన్నట్లయితే పొడిగించబడిన సమయం కోసం అథ్లెట్ పర్యవేక్షించబడాలి.



అథ్లెట్ బయోలాజికల్ పాస్ పోర్ట్

డోపింగ్ పదార్థం లేదా పద్ధతిని గుర్తించే ప్రయత్నానికి బదులు, డోపింగ్ ప్రభావాలను పరోక్షంగా వెల్లడించే ఎంపిక చేసిన బయోలాజికల్ వేరియబుల్స్ ని పర్యవేక్షించడమే అథ్లెట్ బయోలాజికల్ పాస్ పోర్ట్ (ABP) ప్రాథమిక సూత్రం. ADOలు ఈ కింది లక్ష్యాల కోసం దృఢమైన యాంటీ-డోపింగ్ కార్యక్రమం యొక్క పెద్ద వ్యవస్థగా ABPని సమీకృతం చేయవచ్చు:

- నిఘా మరియు పాస్ పోర్ట్ డేటాను సకాలంలో వ్యాఖ్యానించడం ద్వారా తదుపరి శ్రద్ధ అవసరమైన అథ్లెట్లను గుర్తించడం. టార్గెట్ టెస్టింగ్ లేదా విచారణలను మరింత ప్రభావవంతంగా నిర్దేశించడానికి ఉపయోగపడే విలువైన సమాచారాన్ని ABP అందిస్తుంది; మరియు ప్రపంచ డోపింగ్ నిరోధక నియమావళి (కోడ్) యొక్క ఆర్టికల్ 2.2 (ఒక అథ్లెట్ ద్వారా నిషేధిత పదార్థం లేదా నిషేధిత పద్ధతిని ఉపయోగించడం లేదా ఉపయోగించడానికి ప్రయత్నించడం) ప్రకారం సాధ్యమయ్యే డోపింగ్ నిరోధక నియమ ఉల్లంఘనకు (ADRVలు) కొనసాగించడం.
- ABP పై మరింత సమాచారం కోసం, NADA వెబ్‌సైట్‌ను https://nadaindia.yas.gov.in పై సందర్శించండి.

డ్రైడ్ బ్లడ్ స్పాట్ (DBS) నమూనా సేకరణ

అథ్లెట్ వేలి కొనను గుచ్చడం ద్వారా కొన్ని రక్తపు చుక్కలను సేకరించే పద్ధతిని DBS అంటారు. WADAచే గుర్తించబడిన ప్రయోగశాలల్లో విశ్లేషించడానికి చుక్కలు ప్రత్యేకమైన ఫిల్టర్ పేపర్ కార్డ్స్ పై ఉంచబడతాయి. కేశనాళిక రక్త నమూనాలు తీయడంలో శిక్షణ పొందిన DCO లేదా BCO మరియు కావలసినంత అర్హతలు గల వ్యక్తి నమూనాను సేకరిస్తారు.

డ్రైడ్ బ్లడ్ స్పాట్ (DBS) విశ్లేషణ కోసం, అథ్లెట్ లేదా వారి క్రీడా సామర్థ్యంపై వ్యతిరేకంగా ప్రభావం చూపించని అనుకూలమైన ప్రదేశంలో గుచ్చడానికి BCO అత్యంత అనుకూలమైన స్థలాన్ని పొందుతారు. అథ్లెట్ నమూనా సేకరణ స్థలంలో వెచ్చదనం కలిగిస్తారు. స్టెరైల్ డిస్ ఇన్ఫెక్టెంట్ ప్యాడ్ లేదా స్వాబ్ తో రక్త నమూనా స్థలాన్ని BCO డిస్ ఇన్ఫెక్ట్ చేస్తాడు. BCO వేలి కొనల నుండి లేదా ఎగువ చేయి నుండి రక్తం సేకరిస్తాడు. 'A' & 'B'గా లేబుల్ చేయబడిన సురక్షితమైన కిట్ లోకి DBS నమూనాలను BCO బదిలీ చేస్తాడు.



అథ్లెట్ ఆచూకీ

ఎక్కడ ఉన్నారో తెలుసుకోవడం అనేది అథ్లెట్లను పరీక్ష కోసం గుర్తించడానికి అనుమతించే సమాచారం. ఇది అథ్లెట్లను పరీక్షించడానికి అధికారం ఉన్న వారు ఉపయోగించే సమాచారం. సమాచారాన్ని అందించకపోవడం, సరికాని లేదా తప్పుదారి పట్టించే సమాచారాన్ని అందించడం పరిణామాలకు దారితీయవచ్చు.

RTP అథ్లెట్లు అందరూ ముందస్తుగా ప్రతి మూడు నెలలకు తమ ఆచూకీ గురించి ఖచ్చితమైన సమాచారం అందచేయవలసిన అవసరం ఉంది. ప్రయాణించేటప్పుడు – ప్రణాళిక చేసినా లేదా చేయకపోయినా, యాంటీ-డోపింగ్ అడ్మినిస్ట్రేషన్ & మేనేజ్మెంట్ సిస్టం (ADAMS)ని ప్రణాళిక చేయని అత్యవసరాల కోసం కూడా ఉపయోగించబడాలి. మిమ్మల్ని సులభంగా గుర్తించడంలో సహాయపడటానికి స్పష్టమైన ఆదేశాలు కేటాయించబడాలి.

A నమూనా పరీక్షలో పాజిటివ్ అని తేలితే

రెజిస్టర్డ్ టెస్టింగ్ పూల్ లో అథ్లెట్లను ఉంచడానికి NADA అంతిమ నిర్ణయం తీసుకుంటుంది. ఈ ఎంపిక అనేది WADAచే ప్రచురించబడిన విధంగా ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ ఇన్వెస్టిగేషన్స్ కు అనుగుణంగా ఉంటుంది. NADA ఇండియా RTP కోసం క్రమం తప్పకుండా అర్హతను సమీక్షిస్తుంది మరియు నవీకరిస్తుంది మరియు సంబంధిత అర్హతకు అనుగుణంగా జాబితాను సవరిస్తుంది.

రెజిస్టర్డ్ టెస్టింగ్ పూల్ లోని ప్రతి అథ్లెట్ ఈ కింది విధంగా చేయవలసిన అవసరం ఉంది:

ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ఫర్ టెస్టింగ్ (ISTI) నిర్దేశించిన విధానంలో మూడు నెలలకు ఒకసారి వారి ఆచూకీ గురించి NADA ఇండియాకి తెలియచేయాలి.
అన్ని సమయాల్లో ఖచ్చితమైన మరియు పూర్తి సమాచారం నవీకరించాలి
అవసరమైనప్పుడల్లా ఆ ప్రదేశాలలో పరీక్ష కోసం తమను తాము అందుబాటులో ఉంచుకోవాలి.



స్పీక్ అప్

స్వచ్ఛమైన క్రీడలను రక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉంది. స్వచ్ఛమైన క్రీడలో పాల్గొన్న వారు, డోపింగ్ గురించి అనుమానం కలిగినప్పుడు మాట్లాడవలసి ఉంది. అథ్లెట్లు లేదా కోచ్‌లు స్వచ్ఛమైన క్రీడలకు వ్యతిరేకంగా ఏదైనా కార్యాచరణను అనుమానించితే, సాక్ష్యం ఇచ్చినట్లయితే లేదా తెలిస్తే, దానిని నివేదించడం వారి బాధ్యత. స్వచ్ఛమైన క్రీడలను రక్షించడానికి సమాచారాన్ని నివేదించడానికి మరియు భాగస్వామం చేయడానికి వివిధ మార్గాలు ఉన్నాయి.

మాట్లాడండి – WADA నివేదన వ్యవస్థ

WADA యొక్క స్పీక్ అప్ వేదిక ఒక వ్యక్తి లేదా వ్యవస్థ గురించి ఏదైనా సమాచారాన్ని ఖచ్చితంగా గోప్యంగా నివేదించడానికి అనుమతిస్తుంది. అనుమానిత డోపింగ్–ఏదైనా ADRV లేదా స్వచ్ఛమైన క్రీడలకు విరుద్ధంగా ఉండే ఏదైనా చర్య లేదా లోపాన్ని మీరు https://speakup.wada-ama.org/frontpage ద్వారా నివేదించవచ్చు.

NADA ఇండియా మాట్లాడండి వ్యవస్థ

ద స్పీక్ అప్ లేదా మాట్లాడు వ్యవస్థ అనేది NADA ఇండియా ద్వారా రూపొందిన ఒక ముఖ్యమైన కార్యక్రమం. ఇది అథ్లెట్లు, మద్దతు సిబ్బంది మరియు విస్తృతమైన క్రీడా సమాజం ఏదైనా అనుమానిత ADRVలను గోప్యంగా నివేదించడానికి అధికారం ఇవ్వడానికి రూపొందించబడింది. ఈ వ్యవస్థ ప్రపంచ ఉత్తమ పద్ధతులకు అనుగుణంగా ఉంటుంది మరియు క్రీడ యొక్క సమగ్రతను కాపాడుకోవడంలో భారతదేశం యొక్క నిబద్ధతను శక్తివంతం చేస్తుంది.

అందించిన సమాచారం యొక్క గోప్యత మరియు భద్రతను ఈ వ్యవస్థ నిర్ధారిస్తుంది, విజిల్ బ్లోయర్స్ ప్రతీకార భయం లేకుండా మంచి విశ్వాసంతో నివేదించడానికి వీలు కల్పిస్తుంది. విజిల్ బ్లోయర్ సౌకర్యాన్ని బట్టి నివేదికలను అనామకంగా లేదా సంప్రదింపు వివరాలతో సమర్పించవచ్చు. మీరు ఏదైనా డోపింగ్ సంబంధిత దుష్ప్రవర్తనను గమనించినట్లయితే, వెంటనే speakup-nada@gov.in పై నివేదించండి.

ఈ కార్యక్రమం భారతదేశంలో నిజాయితీతో కూడిన, నైతికమైన మరియు స్వచ్ఛమైన క్రీడా వాతావరణాన్ని ప్రోత్సహించడం ద్వారా ప్లే ట్రూ యొక్క విస్తృతమైన లక్ష్యానికి సహాయపడుతుంది.

సోషల్ మీడియా
వేదికల కోసం
లింక్స్:





ట్విట్టర్ (X)
https://x.com/NADAIndiaOffice

ఇన్‌స్టాగ్రామ్
https://www.instagram.com/nadaindiaoffice/?hl=en

థ్రెడ్స్
https://www.threads.net/@nadaindiaoffice?xmt=AQGzvg7tK27f7focxy6LJ3bAbWdCEidXEy_-igxJrfoKCms

లింక్డ్‌ఇన్
https://www.linkedin.com/company/national-anti-doping-agency-india/

ఫేస్‌బుక్
https://www.facebook.com/NADAIndiaOfficial

లింక్ ట్రీని యాక్సెస్ చేయడానికి క్యూఆర్ కోడ్ & లింక్:

https://linktr.ee/NadaIndialinks

ఏదైనా నిషేధిత ఔషధం మీ క్రీడా కెరీర్‌ను పాడు చేయనీయవద్దు!

NADA ఇండియా వారిచే నిషేధిత హోదా కలిగిన ఔషధం లేదా దానిలోని పదార్థాలను సులభంగా శోధించడం ద్వారా అథ్లెట్లు అనుకోకుండా కలిగే డోపింగ్ నుండి తమను తాము కాపాడుకోవచ్చు.

మీ మెడిసిన్ యాప్ గురించి తెలుసుకోండి

డౌన్‌లోడ్ చేయడానికి ఇక్కడ స్కాన్ చేయండి



గమనిక: ఏదైనా వ్యత్యాసం ఉంటే, ఈ కరపుస్తకం యొక్క ఇంగ్లిషు వెర్షన్ అంతిమంగా పరిగణన చేయబడుతుంది.

సత్యమేవ జయతే
Government of India

నిష్పక్ష ఖేల
Play fair

నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ ఇండియా

ర్యాంప్ నంబర్ 02, హాల్ నంబర్ 103-104, మొదటి అంతస్తు,
జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం కాంప్లెక్స్, లోధీ రోడ్, న్యూఢిల్లీ-110003
ఫోన్:+ 91-11- 24368274, ఇమెయిల్: info.noda@nic.in, edu-nadaindia@gov.in

#SAYNO TODOPING | ఈరోజు & ప్రతిరోజూ